
# నవ్వితే నవ్వండి!



- సేకరణ : వాసంతి మాఘుపు.

## అంతరిక్ష యాత్ర!

ఓ అంతరిక్షపరిశోధన సంస్థ ఒక వ్యక్తిని, కోతిని అంతరిక్షములోనికి పంపి పరిశోధనలను చేయవలెనని సంకల్పించి, దానికై ఒక వ్యక్తికి, కోతికి శిక్షణనిచ్చింది. శిక్షణ పూర్తి అయిన తరువాత, ఆ అంతరిక్ష పరిశోధన నౌకను ప్రయోగించడానికి ముందు, ఎవరెవరు ఏ ఏ బాధ్యతలను నిర్వర్తించాలో శాస్త్రవేత్తలు తెలియజెప్పడం మొదలు పెట్టారు. మొదటగా కోతికి ఏ ఏ మీట ఏ ఏ సమయములో ఉపయోగించాలో, ఏ ఏ విషయములు నమోదు చేసుకోవాలో, ఎప్పుడు ఛాయాచిత్రములు తియ్యాలో, నౌకలో ఇందనము కొలతల ఆధారముగా ఏ చర్య తీసుకోవాలో అంతా వివరిస్తున్నారు. అది చూస్తున్న వ్యోమగామి కోతికే ఇంత కష్టతరమైన ప్రణాళిక ఉంటే నాకెలాంటి ప్రణాళిక ఉంటుందోనని ఆతృత పడసాగాడు. కోతికి ఇవ్వవలసిన సూచనలు ముగించిన వెంటనే ఆ శాస్త్రవేత్తలు ఆ వ్యోమగామికి సూచనలివ్వడానికి సిద్ధమయ్యారు. ఊపిరి బిగబట్టి తనకెలాంటి సూచనలనిస్తారోనని ఎదురుచూస్తుండగా, సమయానికి కోతికి ఆహారము పెట్టమని సూచించారు శాస్త్రవేత్తలు.

**వ్యోమగామి :**

## Bullfighting Vs. Cricket

**First person :** The national sport of Spain is bullfighting, and in England it's cricket.
**Second person :** I would rather play in England.
**First person :** Why?
**Second person :** I would rather fight crickets.
**First person :**

## Sweat!

"What is that which dries in the shade?" asked the first one.
"Sweat" replied the second one.

## ఇంటర్వ్యూ!

ఓ అవధాని గారిని, ఓ విలేఖరి ఇంటర్వ్యూ చేస్తూ ...

**ప్రశ్న.** అయ్యా! మీకు ఆశువుగా పద్యం చెప్పడం ఎలా అలవడింది?

**సమాధానం.** చిన్నప్పుడు మా తండ్రిగారే పృచ్ఛకుడుకాగా, ఆశువుగా అబద్ధము చెప్పేవాడిని. తరువాత వ్యాకరణము అభ్యసించిన తరువాత ఆశువుగా పద్యం చెప్పడం అలవడింది.

**ప్రశ్న.** మరి వ్యస్తాక్షరిని ఎలా సాధన చేసారు?

**సమాధానం.** పాఠశాలలో మా గురువుగారికి అర్థం కాకుండా అక్షరములను తికమకగా వ్రాసి గుర్తుంచుకోవడం ద్వారా!

**ప్రశ్న.** గంటాగణనం ఎలా సాధ్యపడింది?

**సమాధానం.** మా అధ్యాపకులు పాఠము చెప్పే సందర్భములో, మధ్యలో ఎన్నిసార్లు 'ఓ.కె' అనేవారో లెక్కించడముద్వారా ఈ కళ అబ్బింది.

**ప్రశ్న.** మరి ధారణ?

**సమాధానం.** కళాశాల జీవితములో విన్న అమ్మాయి పేరు గుర్తుంచుకోవడం, మిత్రులు ఎవరెప్పుడు ఏ దుస్తులు ధరిస్తున్నారో, ఏ రోజు ఏ సంఘటన జరిగిందో, పుస్తకములో ఏ పేజీలో ఏముందో గుర్తుంచుకోవడం ద్వారా ధారణ అలవడింది.

"యువతరానికి విలువైన సందేశమునిచ్చారండి. ఊకదంపుడు టి.వి. ప్రేక్షకుల తరుపున ధన్యవాదములు స్వీకరించండి. సెలవు. " అని ముగించాడా విలేఖరి.

## లౌక్యం!

ఓ యాచకుడు ఊరూరు తిరుగుచూ పొట్టబోసికొనుచుండెను. అతడొక రోజున ఒక ఊరి నుండి ఇంకొక ఊరికి పోవుచుండగా దారిలో కలిసిన బాటసారితో సంభాషణ ఈ విధముగా సాగెను.

**బాటసారి** : అయ్యా! మీ పేరు?

**యాచకుడు** : భద్రయ్య!

**బాటసారి** : యేమి భద్రయ్య?

**యాచకుడు** : అది ఇప్పుడే చెప్పలేను. ఎదుటి ఊరును బట్టి నా పేరు మారుచుండును.

**బాటసారి** : అది ఎలా?

**యాచకుడు** : ఎదుటి ఊరు వారు లింగధారులైనచో (శైవులైనచో) నా పేరు వీరభద్రయ్య. వైష్ణవులైనచో నా పేరు రామభద్రయ్య.

**బాటసారి** : (ముక్కుమీద వేలు వేసుకుంటూ) ఔరా! ఎంత లౌక్యం!!

*ఈసారికి ఇంతే! మళ్ళీ వచ్చే సంచికలో మరికొన్ని!!*